తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
26-04-2024
శుక్రవారం
మల్కాజిగిరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
సంపుటి : 01 | సంచిక : 248 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889



పదేండ్ల మోసం, వందేళ్ల విధ్వంసం పేరుతో బిజెపి పాలనపై కాంగ్రెస్ ప్రజా ఛార్జీషీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. రూ.400 ఉన్న సిలిండర్ను రూ.1200లకు పెంచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రూ.60 ఉన్న పెట్రోల్ ఇప్పుడు రూ.110లకు పెరిగిందని, ఆ రోజు రూ.80 ఉన్న మంచినూనె ఈ రోజు రూ.180 అయిందని దుయ్యబట్టారు.

# పదేండ్ల మోసం.. వందేళ్ల విధ్వంసం...

- బిజెపి పాలనపై కాంగ్రెస్ ప్రజా ఛార్జీషీట్ విడుదల

**జయభేరి, హైదరాబాద్ ఏప్రిల్ 25:**

సామాన్యులు కూడా బ్రతకలేని నిత్యవసర ధరలు పెరిగాయని, పదేళ్లలో మోడీ వైఫల్యంపై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి 7 లక్షల ఉద్యోగాలే ఇచ్చారని, రైతుల ఆదాయం రెండింతలు చేస్తామని మోడీ మోసం చేశారని, రైతులను ఆదుకుంటామని మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చారని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు.నల్ల చట్టాలు రద్దు చేయాలని ఢిల్లీ సరిహద్దులో లక్షల మంది రైతులు 16 నెలలు ధర్నాలు చేశారన్నారు. స్విస్ బ్యాంకులో లక్షల కోట్ల నల్లదనం తెస్తానని మాట తప్పారని, రూ.15 లక్షలు ప్రతి పేదవాడి ఖాతాలో వేస్తానని దేశాన్ని మోసం చేశారన్నారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని, జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు.


ఎస్సి, ఎస్టి, బిసి రిజర్వేషన్లపై బిజెపి కుట్రలు చేస్తోందని రేవంత్ రెడ్డి మండిపడ్డారు.రిజర్వేషన్ల రద్దుకే 400 సీట్లు కావాలని మోడీ అంటున్నారని ధ్వజమెత్తారు. బిజెపి వేసే ప్రతి ఓటు రిజర్వేషన్లు రద్దు చేసినట్టేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒబిసి రిజర్వేషన్లు 27 శాతం నుంచి 50 శాతం పెంచుతామని భయం మోడీకి పట్టుకుందన్నారు. జిఎస్టి పేరుతో కేంద్ర దోపిడికి పాల్పడిందని, భక్తులం అని చెప్పుకునే బిజెపి చివరికి అగర్బత్తిలను కూడా వదలడం లేదని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. అగ్గిపెట్టె, సబ్బు బిళ్ల, అగర్బత్తిలపై జిఎస్టి బాదడం మోడీకి న్యాయామా? అని ప్రశ్నించారు.

# 3 రోజులు మోడీ ప్రచారం



**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 25 :**

పార్లమెంట్ ఎన్నిల నామినేషన్ ప్రక్రియ గురువారం ముగిసింది. దీంతో ఇక ప్రచారం మరింత ఊపందుకోనుంది. ఇప్పటికే సీఎం రేవంత్రెడ్డి పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సభలు, రోడ్షోలు నిర్వహిస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ అదినేత కేసీఆర్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. ఇక బీజేపీ అభ్యర్థులు కూడా ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. తాజాగా బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేసేందుకు ప్రధాని మోదీ కూడా రంగంలోకి దిగబోతున్నారు. ఈమేరకు షెడ్యూల్ ఖరారైంది.ఏప్రిల్ 30వ తేదీ, మే 3, 4 తేదీల్లో ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించి లోక్సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ఈనెల 30 జహీరాబాద్లో బహిరంగ సభలో ప్రసంగిస్తారు. తర్వాత శేరిలింగంపల్లిలో ఐటీ కంపెనీ ఉద్యోగులతో ప్రధాని సమావేశమవుతారు. తర్వాత మే 3వ తేదీన వరంగల్లో నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపారు. అదే రోజు భువనగిరి, నల్లగొండ పార్లమెంటు స్థానాలను కలుపుతూ మరో సభ నిర్వహిస్తారని పేర్కొన్నారు. మే 4వ తేదీన మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నారాయణపేట, చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని వికారాబాద్లో మోదీ ప్రచార సభలు నిర్వహిస్తారని వివరించారు.తెలంగాణలో ఈసారి మెజారిటీ స్థానాలపై కమలం పార్టీ కన్నేసింది. పది స్థానాలు టార్గెట్గా పెట్టుకుంది. ఈ క్రమంలోనే ఇప్పటికే నామినేషన్ కార్యక్రమాల్లో కేంద్ర మంత్రులు పాల్గొంటున్నారు. నామినేషన్లు ముగియగానే ప్రధాని మోదీతోపాటు కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు ప్రచారం చేయనున్నారు. రోడ్షోలు, సభలు నిర్వహించనున్నారు. ప్రజలను ఆకట్టుకోవడమే లక్ష్యంగా బీజేపీ దూకుడు పెంచబోతుంది.



తెలంగాణలో బీఆర్ఎస్కు ఎనిమిది నుంచి పది సీట్లు వస్తున్నాయని సర్వేలు చెబుతున్నాయి.. కష్టపడితే మరో రెండు, మూడు సీట్లు వస్తాయని కేసీఆర్, కేటీఆర్ పదే పదే చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ సర్వేల పేరుతో కేసీఆర్ పార్టీ శ్రేణుల్లో నమ్మకాన్ని కలిగించారు.


# పార్టీ ఉనికి కాపాడుకోనెదేలా...

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 25 :**

కేటీఆర్ కూడా వంద స్థానాల్లో విజయం ఖాయమని చెబుతూ వచ్చారు. కానీ చివరికి ఫలితం తేలిపోయింది. ఆ తర్వాత ఓటమి ఖాయమని రెండు వారాల ముందే తేలిందని కానీ అప్పుడు అభ్యర్థుల్ని మార్చలేం కదా అని ఆయన పార్టీ నేతలకు చెప్పినట్లుగా ప్రచారం జరిగింది. నిజానికి అప్పట్లో బీఆర్ఎస్ ఓడిపోతుందని ఎక్కువ మంది అనుకోలేదు. ఇప్పుడు కేసీఆర్ కేసీఆర్ సర్వేల్లో ఎనిమిది నుంచి పది సీట్లు అని చెబుతున్నారు కానీ.. గెలుస్తుందని బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా నమ్మలేకపోతున్నారు. బీఆర్ఎస్ పార్టీ తక్షణ కర్తవ్యం.. కనీసం ఐదు లోక్ సభ సీట్లు సాధించడం. అలా సాధిస్తేనే ఇంకా ప్రజలు ఆ పార్టీ వైపు ఉన్నారన్న అభిప్రాయం ఏర్పడుతుంది. ఒకటి లేదా రెండు సీట్లకు పరిమితమైతే.. వారు కూడా పార్టీలో ఉంటారన్న గ్యారంటీ ఉండదు. తెలంగాణ

...మిగతాది 2 లో

# ఎన్నికల తర్వాత రేషన్ కార్డులు




**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 25 :**


తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం సుమారుగా 20 లక్షల కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి. దాదాపు పదేళ్లుగా తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు జారీ కాలేదు. ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తాము అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అధికారం లోకి వచ్చాక రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని మూడు నెలల క్రితం ప్రకటించింది. తాజాగా ప్రజానీకానికి గుడ్ న్యూస్ చెప్పింది.తెలంగాణ

...మిగతాది 2 లో

# పేకాట స్థావరంపై దాడి

ఏడుగురు పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

రూ.2,51,130 నగదు, 7 మొబైల్స్, 4 బైక్లను, ఫోర్ వీలర్ స్వాధీనం



**జయభేరి, రామగుండం:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ జ్యోతి నగర్ లోని ఒక లాడ్జ్ లో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ సిబ్బందితో కలిసి లాడ్జిపై దాడి చేశారు. వారి వద్ద నుండి రూ.2,51,130 నగదు, 7 మొబైల్స్, 4 బైక్లను, ఫోర్ వీలర్ స్వాదీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న నగదు, సెలఫోన్లు, ద్విచక్ర వాహనాలు, పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు.



# మూతిలో 32 పండ్లు ఉంటాయి..

...మిగతాది 2 లో

# సీఎంకు సవాల్ విసిరిన మాజీమంత్రి



**జయభేరి, మెదక్, ఏప్రిల్ 25:**

తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మెదక్ రోడ్ షోలో ఎమ్మెల్యే హరీష్ రావు సంచలన కామెంట్స్ చేశారు. అమరవీల స్థూపం వద్దకు రాజీనామా పత్రంతో తాను వస్తానని.. నువ్వు వస్తావా.. అని ప్రశ్నించారు.

...మిగతాది 2 లో

# కాజీపేట బ్రిడ్జికి మోక్షం ఎప్పుడు

**జయభేరి, వరంగల్, ఏప్రిల్ 25 :**

హనుమకొండ, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న కాజీపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఏళ్లు గడుస్తున్నా పూర్తి కావడం లేదు. బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి, ఏడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పనులు ఇంకా నత్త నడకన కొనసాగుతున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రజల రాకపోకలు దృష్ట్యా 1972 లో హైదరాబాద్, హనుమకొండ రోడ్డు మార్గంలో కాజీపేట రైల్వే లైన్ పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. పెరిగిన రద్దీకి ఇప్పుడు రాకపోకలు సాగిస్తున్న బ్రిడ్జి సరిపోక ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండడంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాత బ్రిడ్జికి సమాంతరంగా నూతన బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో 2017 సంవత్సరంలో రూ.78 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఏడు సంవత్సరాలు గడిచినా పనులు నత్తనడకన సాగుతున్నాయి. ట్రై సిటీస్గా పేరున్న వరంగల్ నగరంలో కాజీపేట ఒకటి.

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## పార్టీ ఉనికి కాపాడుకోనెదేలా...

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఏర్పడిన పరిస్థితులు బీఆర్ఎస్ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. దశాబ్దన్నర తెలంగాణ రాష్ట్ర ఉద్యమం, దశాబ్దకాల అధికారం అనుభవించిన పార్టీ ఒక్క ఓటమికే తీవ్ర సమస్యలు ఎదుర్కొంటోంది. వంద రోజుల్లో రాష్ట్రంలో జరిగిన ఈ పరిణామం రాజకీయవర్గాలను విస్మయానికి గురిచేస్తోంది. అసెంబ్లీ ఎన్నికలు ఆగం చేయగా కళ్ళముందున్న లోక్ సభ ఎన్నికల గండాన్ని గట్టెక్కి కొన్ని స్థానాల్లోనైనా 'పరువు' నిలబెట్టుకోవడం ఆ పార్టీకి అందించే అత్యవసరమైన ఆక్సిజన్ గా మారనున్నది. అనేక అవాంతరాల మధ్య సానుకూల పరిస్థితి కోసం కేసీఆర్ తో పాటు ఆయన కుటుంబం సర్వశక్తు లొడ్డుతోంది. లోక్ సభ ఎన్నికల ఫలితాలు కనీసం ఊపిరిపోయకపోతే ఆ పార్టీ రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారడం ఖాయంగా కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారానికి దూరం అయినా 39 మంది ఎమ్మెల్యేలతో బలమైన ప్రతిపక్షంగానే ఉన్నారు. కానీ ఆ ప్రతిపక్ష స్థానాన్ని బీఆర్ఎస్ కాపాడుకోగలదా అన్న ప్రశ్న ఈ మూడు నెలల్లోనే వచ్చింది. అధికారం ఉందని వలస వచ్చిన నేతలు అధికారం పోగానే తిరుగుముఖం పట్టారు. నిన్నా మొన్నటి ఎవరు ఏ పార్టీలో గెలిచినా బీఆర్ ఎస్ పార్టీలో చేరిపోతారనే విమర్శలు వినిపించేవి. ఒక్క మాటలో చెప్పాలంటే ఒకరో ఇద్దరో మినహా ఫలనా నాయకుడు పార్టీ మారడనే అభిప్రాయానికి తావులేకుండా పోయింది. వారు వీరు అనేదీ లేకుండా అన్ని పార్టీలకు చెందిన వారంతా బీఆర్ఎస్ లో చేరిపోయారు. విపక్షాలకు పోటీచేసే గట్టి అభ్యర్థి లేకుండా చేసే ప్రయత్నంలో కేసీఆర్ విజయవంతమయ్యారని అనుకోవచ్చు. కానీ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షంగా ప్రజలే మారితే పరిస్థితి మరిపోతుంది. తర్వాత అదే జరిగింది. బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓటమి వరకూ అత్యంత బలమైన పార్టీగా కనిపించింది. లోక్ సభ, రాజ్యసభ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మున్సిపల్ కార్పొరేషన్ లు, జిల్లా పరిషత్ లు, మండల, గ్రామ స్థాయి వరకు అంతా ఆ పార్టీ ప్రజా ప్రతినిధులే ఉన్నారు. వేళ్ళ మీద లెక్కించేంత మంది మాత్రమే విపక్ష పార్టీ ప్రతినిధులున్నారు. ఓ మోస్తారు సంఖ్యలో విపక్షాలు గెలిచినా తెల్లవారేసరికి గులాబీ గూటికి చేరిపోయే వారు. అసెంబ్లీ ఎన్నికల వరకు మూడవసారి ముచ్చటగా అధికారం, వందకు పైగా సీట్లు మనవే అంటూ గంభీరంగా ప్రకటించిన కేసీఆర్ తెలంగాణ ప్రజల విలక్షణ తీర్పుతో ఓటమిపాలైంది. అధికారం కోల్పోయినప్పటి నుంచి జరుగుతున్న పరిణామాలు ఆ పార్టీని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుండగా ప్రజా తీర్పు నుంచి కోలుకోకముందే పార్లమెంట్ ఎన్నికలురావడం 'అగ్ని పరీక్ష'గా మారింది. తిరిగి లోక్ సభ ఎన్నికల్లో పోటీచేసేందుకు పార్టీ సమాయత్తమవుతున్న తరుణంలో గట్టి దెబ్బతగిలింది. సిట్టింగు ఎంపీల్లో మెజార్టీ పార్టీ చేజారిపోయారు. సగం మంది బీజేపీలో చేరితే మరికొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. నిన్నటి వరకు ఎంపీలుగా ఉన్న సిట్టింగుల్లో కొందరిని మార్చాలని పార్టీ అధిష్టానం ఆలోచన చేస్తుండగా పార్టీలు మారిపోయారు. కొందరు టికెట్ రాదని మారిపోతే, మరికొందరు ఇతర పార్టీల్లో టికెట్ రావడంతో మారిపోయారు. కొందరు మాత్రం ఈ పార్టీ పక్షాన పోటీచేస్తే గెలవడం కష్టమని భావించి పార్టీ ఫిరాయించారు. అభ్యర్థులుగా ప్రకటించిన తర్వాత గడ్డం రంజింత్ రెడ్డి, కడియం కావ్యలు కాంగ్రెస్ లో చేరిపోవడం ఆ పార్టీ గెలుపు గుర్రం కాకపోవడమే కారణమని చెప్పవచ్చు. రాష్ట్రంలోని 17 స్థానాల్లో పోటీలో నిలుపగల నాయకులు ఆ పార్టీలో ఉన్నప్పటికీ నిన్న అధికారంలో ఉన్నప్పటికీ పరిస్థితికి, ఓటమి తర్వాత పరిస్థితి పూర్తిగా తారుమారైంది. ఎన్నికలన్న తర్వాత గెలుపోటములు సహజం. కానీ ఒక్క ఓటమికే బీఆర్ఎస్ చెల్లాచెదురు అవుతోంది. లోక్ సభ ఎన్నికల్లో కూడా ఇలాంటి ఓటమి ఎదురైతే.. ఇక బీఆర్ఎస్ స్థానాన్ని బీజేపీ అందుకుంటుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీని కాపాడుకునేందుకు మరోసారి రంగంలోకి దిగారు. ఆరోగ్యం సహకరించకపోయినా ఆయన బస్సు యాత్రకు సిద్ధమయ్యారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా క్షేత్రస్తాయిలో ప్రచారాన్ని కొనసాగించేందుకు బస్సు యాత్ర చేపట్టడం వల్ల కొంతైనా పార్టీ కేడర్ కు విశ్వాసం పెరుగుతోంది. ఎంపీ ఎన్నికల్లో కొంతైనా ఫలితాలు సానుకూలంగా వస్తే దాని నుంచి ఊపిరిపీల్చుకుని తర్వాత పార్టీని కింది నుంచి నిర్మాణం చేసుకునేందుకు చాన్సు దక్కుతోంది. ఈ త్రిముఖ పోటీలో బీఆరెస్ కనీసంగానైనా ఎంపీ స్థానాలు దక్కించుకోలేకపోతే మొదటికే మోసం వస్తుంది. తిరిగి పార్టీని క్షేత్రస్థాయి నుంచి నిర్మించి చిత్తుశుద్ధితో ముందుకు పోతే తప్పితే అధికారానికి బాగా అలవాటు పడిన పార్టీలో వచ్చే ఐదేళ్ళ వరకు నాయకులు, కేడర్ ను కాపాడుకోవడం అంత ఈజీ కాదు. ఎందుకంటే ప్రత్యామ్నాయం రూపంలో బీజేపీ రెడీగా ఉంది మరి. అందుకే కేసీఆర్ ఇది.. ఉనికి సమస్యతో కూడిన కఠినమైన సవాల్ అనుకోవచ్చు.

## ఎన్నికల తర్వాత రేషన్ కార్డులు

ప్రభుత్వం మూడు నెలల క్రితం ఆరు గ్యారంటీల అర్హుల ఎంపిక కోసం ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులు స్వీకరించింది. ఇందులో రేషన్ కార్డు లేనివారు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. ఇందులో 19 లక్షల వరకు దరఖాస్తులు వచ్చాయి. తాజాగా వాటి పరిశీలనపై దృష్టిపెట్టింది. దరఖాస్తు చేసుకోనివారు ఉంటే రెవెన్యూ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అర్హులందరికీ రేషన్ కార్డు ఇస్తామని చెబుతోంది. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఈ నేపథ్యంలో కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి తెలంగాణ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి కీలక సమాచారం వెల్లడించారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన వెంటనే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ షురూ అవుతుందని తెలిపారు. కోడ్ ముగిసిన వెంటనే అధికారులను దరఖాస్తుదారుల ఇంటికి పంపించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీలతో కలిసి రేషన్ కార్డుల జారీ కార్యక్రమం ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. జూన్ రెండో వారం నుంచి క్షేత్రస్థాయి పరిశీలన ప్రారంభించి జూలైలో కొత్త కార్డులు జారీ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. అర్హత ఉన్న అన్ని కుటుంబాలకు రేషన్కార్డు అందితే.. పేద ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుంది.

## కాజీపేట బ్రిడ్జికి మోక్షం ఎప్పుడు

హైదరాబాద్కు వెళ్లాలంటే ప్రధాన రోడ్డు మార్గమైన కాజీపేట మీదుగా వెళ్లాలి. అయితే హైదరాబాద్ కు వెళ్లే రోడ్డు మార్గంలో కాజీపేట రైల్వే లైన్ ఉండడంతో 1972లో ప్రజల అవసరాలు, వాహనదారుల రాకపోకల దృష్ట్యా రైల్వే లైన్ పై ఓవర్ బ్రిడ్జి నిర్మించడం జరిగింది. అయితే అప్పటి రద్దీకి అనుగుణంగా బ్రిడ్జి నిర్మాణం జరిగింది. సిటీ విస్తరించటం హైదరాబాద్ కు రాకపోకలు పెరగడంతో అప్పటి బ్రిడ్జి ఇరుకుగా మారడంతో, తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. చిన్న ప్రమాదం జరిగినా, భారీ వాహనాలు సాంకేతిక లోపంతో బ్రిడ్జిపై నిలిచిన గంటల తరబడి ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతోంది. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. అంతే కాకుండా పాత బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడం, భారీ వాహనాలు వెళ్లినప్పుడు బ్రిడ్జి ధ్వసం అవుతుండడంతో ప్రమాదాన్ని గమనించిన అప్పటి ప్రభుత్వం పాత బ్రిడ్జికి సమాంతరంగా నూతన బ్రిడ్జి నిర్మాణానికి 78 కోట్ల నిధులు మంజూరు చేసింది. 2017 సంవత్సరంలో ప్రారంభమైనా, ఇప్పటికీ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. రైల్వే లైన్ కు ఇరువైపులా 80 శాతం పనులు పూర్తయిన రైల్వే లైన్ పై చేపట్టాల్సిన పనులు నిలిచిపోయాయి. అయితే రైల్వే లైన్ పై బ్రిడ్జి పనులు పూర్తి చేయడానికి ఏళ్ల తరబడి వేచి చూస్తున్నారు వాహనదారులు. రైల్వే లైన్ పై బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలంటే రైల్వే జీఎం నుంచి అనుమతులు రావడం, రైల్వే నిబంధనల ప్రకారం వారి అధికారుల సమక్షంలో పనులు చేయాల్సి ఉంటుంది. అయితే రైల్వే అధికారుల నుండి అనుమతులు రాకపోవడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. రైల్వే లైన్పై నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ చూపెట్టకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని విమర్శలున్నాయి. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ రెండు సార్లు ఎన్నికల్లో గెలిచి దాదాపు 10 ఏళ్లు అధికారంలో కొనాసగింది. గత ప్రభుత్వంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలైనా, దాదాపు ఏడేళ్లు పూర్తయినా పనులు పూర్తి కాదేలు. ఈ క్రమంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో బ్రిడ్జి పనులు ఇప్పటికైనా పూర్తి అవుతాయా.. లేక పాత లెక్కలు పరిశీలించడంతో మరింత ఆలస్యం జరిగే ఛాన్స్ ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ప్రజా ప్రతినిధులు, రైల్వే అధికారులు చొరవ చూపి రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేయాలని వాహనదారులతో పాటు నగర ప్రజలు కోరుకుంటున్నారు. నూతన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో మొదట్నుంచీ అడ్డంకులు ఎదురవుతున్నాయి. సమాంతర బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రైవేటు వ్యక్తుల నుంచి ల్యాండ్ సేకరించడంతో పాటు బ్రిడ్జి నిర్మాణ పనుల టెండర్లకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం అప్పటి ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. పనులు ఎప్పటికి పూర్తవుతాయోనని స్థానికులు ఆశగా ఎదురు చూస్తున్నారు

**హిస్టరీ ఆఫ్ తెలంగాణ అంటే కెసిఆర్.. కెసిఆర్ కి ప్రజాస్వామ్యం గుర్తొచ్చింది.. మెగా ప్రాజెక్టులు కట్టేటప్పుడు కొన్ని లోపాలు సంభవిస్తాయి... తెలంగాణలో నాశనం చేస్తుంటే చూస్తూ ఉంటానా..!? కాళేశ్వరం ప్రాజెక్ట్ 16 టీఎంసీలు.. పిల్లర్లను బాగు చేయాలని అప్పుడే అధికారులు ఆదేశించా.. ఇవి మాజీ సీఎం కేసీఆర్ మాటలు.. కెసిఆర్ మాటలపై 'జయభేరి' కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ రాజకీయ సమగ్ర విశ్లేషణ..**

# మూతిలో 32 పండ్లు ఉంటాయి..

## ఒకటి నొప్పి లేస్తే అన్నీ ఊడా గుంజుకుంటామా...

✍ జయభేరి, హైదరాబాద్ :

చాన్నాళ్ల తర్వాత ఓ మీడియా ఇంటర్వ్యూలో కేసీఆర్ తన మనసులో ఏం చెప్పాలనుకున్నాడో నాలుగు గంటల ఇంటర్వ్యూలో తెలంగాణ భౌగోళిక ముఖచిత్రాన్ని ఆవిష్కరించారు. ఇంత వరకు బాగానే ఉన్నా అడిగిన ప్రశ్నకు మాత్రం సమాధానాలు దాటవేస్తూ ముఖాన్ని దాచుకుంటూ మాటిమాటికి తొడుముకుంటూ నోరు చప్పరించుకుంటూ మాట దాటవేసి మాటలకు పదును పెట్టాడు... ఒకటా రెండా సుమారు నాలుగు గంటల పాటు సాగిన ఇంటర్వ్యూలో ఆద్యాంతం కేసీఆర్ ముచ్చటను వినాలనిపిస్తుంది గాని ఆయన చెప్పిన మాటలు ఒక్కటి కూడా నిజం కాదు అనేది తెలంగాణ ప్రజలు అర్థం చేసుకున్నట్టు తెలుస్తోంది. ఒకవైపు మిషన్ భగీరథ కాళేశ్వరం ప్రాజెక్టు గురించి అడుగుతుంటే.. చేతకాని దద్దమ్మలు కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డలో ఒక చిన్న ప్రాబ్లం వస్తే దాన్ని పెద్దగా చూపిస్తూ కేసీఆర్ను తప్పు పట్టేలా చేస్తున్నారు అంటూ తన ఔన్నత్యాన్ని తానే చాటుకున్నాడు..

ఇంకొద్దిగా మరొక అడుగు ముందుకేస్తూ కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తారని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ... ఒక్కసారిగా కెసిఆర్ తన మెదడుకు పదును పెడుతూ హిస్టరీ ఆఫ్ తెలంగాణ అంటే కేసీఆర్ కేసీఆర్ నామరూపాలు లేకుండా చేయడం ఎవ్వడి వల్ల కాదు అంటూ కరకండిగా చెప్పాడు. తాను చేసిన అభివృద్ధి పథకాలన్నింటిని ఏం చేస్తారు యాదగిరి గుట్టను కట్టింది నేనే కదా.. యాదాద్రి ఆలయానికి ఎందుకు వెళ్తున్నారు. ప్రాజెక్టులకు ప్రాణం పోసింది నేను గదా అందులో నుంచి నీళ్లు వాడుకోరా... విద్యాలయాలు చేశాను గురుకులాలు తీసుకొచ్చాను ఎమ్మెల్యేలను తీసుకొచ్చాను ఎంపీలను తీసుకొచ్చాను వందల సంఖ్యలో జడ్పిటిసి లను ఎంపీటీసీలను మండలాలను గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనతనాది వీటన్నింటిని తీర్చేస్తారా అంటూ నిరాటకంగా తన నోటికి పదును పెట్టాడు... కెసిఆర్ అభ్యాంతం మాట్లాడినంత సేపు ప్రశ్నకు సంబంధించి జవాబు రాకపోగా దాని హిస్టరీని తొవ్వి తీసే ప్రయత్నం చేశారు..

ఇక కాంగ్రెస్పై దాడి చేస్తూ ఏకంగా కేసీఆర్ దేవుళ్ళపై ఒట్టు మెట్టుడు కేసీఆర్ ని తిట్టుడు ఇది వాళ్ళ అవివేకానికే వదిలేస్తున్నట్టు సెటైర్లు విసిరాడు.. అంతేనా అనుకుంటే మీరు ఓడిపోవడానికి మీ ఎమ్మెల్యేలే కారణమా అని అడిగిన ప్రశ్నకు... మా ఎమ్మెల్యేలు మేము మా ప్రభుత్వం మంచిగా పని చేసింది మా ఎమ్మెల్యేల వల్ల మాకు ఏమీ సమస్య లేదు ఓడిపోవడానికి వాళ్ళ కారణమేమీ కాదు అని చెప్తూనే పదేండ్లు మేము చేసినాం కాబట్టి, కాస్త మార్పు ప్రజలు కోరుకున్నారు. అందుకనే ఒకసారి కాంగ్రెస్కు ఇచ్చి చూద్దామని ప్రజలు తనతో చెప్పినట్టుగా పెద్ద సోది ముచ్చట పెట్టాడు... ఏకంగా నాలుగు గంటల ఇంటర్వ్యూలో కేసీఆర్ మజాకా అన్న విధంగా ప్రతి ఒక్క సబ్జెక్టుపై హిస్టరీని తీసుకొచ్చి తెలంగాణ భౌగోళిక చిత్రాన్ని ఒక కథ రూపంలో చెప్పాడు... తెలంగాణ నీటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ అంటే ఇలా ఉంటుంది ఇటువైపు గోదావరి అటువైపు కృష్ణ ఈ రెండు నీటి వనరులు ఏ విధంగా ఉంటాయి అంటూ పెద్ద కథలే చెప్పాడు.... ఇక గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు 14 టీఎంసీల జీవో ఇచ్చారని అదే నేను కాళేశ్వరం



ప్రాజెక్టుకు పేరు మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు అని ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టి 16 టీఎంసీల నీటిని విడుదల చేస్తూ లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిన ఘనత మాది అంటూ డబ్బా కొట్టుకున్నాడు... కాళేశ్వరం ప్రాజెక్టు పై అంతా అవినీతి జరిగిందంటూ అధికార పార్టీ చేస్తున్న ఆరోపణలపై మీరేం స్పందిస్తారు అని అడిగితే... ఇదంతా సోది ముచ్చట ఇదంతా ఎందుకు గాని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు ఎక్కడో కాళేశ్వరం ప్రాజెక్టులో ఒకచోట చిన్న పొరపాటు జరిగితే దాన్ని భూతద్దంలో పెట్టి చూస్తూ కేసీఆర్ను బదనం చేయాలని చూస్తున్నారు అంటూ మాట వేసే ప్రయత్నం చేశారు...

**మొత్తానికి కేసీఆర్ కు ప్రజాస్వామ్యం అంటే బాగా తెలిసి వచ్చింది అన్నట్టుగా అర్థమైంది. ఎందుకంటే 50,000 మంది రైతులుతో ధర్నా చేసి అధికార ప్రభుత్వం మెడలు వంచుతాము ప్రజాస్వామ్యంలో ఉన్నాము మేము ధర్నా చేస్తాము ఉద్యమాలు చేస్తాము అంటూ మల్ల ఆనాటి తెలంగాణ ఉద్యమం మాటలు ఏ విధంగానైతే ఉన్నాయో అవే మాటలు మళ్ళీ వినపడుతున్నాయి. అంటే 2014లో అధికారం వచ్చిన తర్వాత పరిపాలన కొనసాగించిన కేసీఆర్ 2018 తిరిగి అధికారం దక్కించుకున్న తర్వాత ఉద్యమాల ఊసే ఎత్తకుండా ధర్నాల మాటే ఎత్తకుండా ఎక్కడికక్కడ సంఘాలను కుల సంఘాలను ఏరి పారేశాడు...వాడొకడు వీడొకడు కలిసి ఉద్యమాలు చేస్తారు అంటూ యతేష్కాల మాటలు మాట్లాడాడు... మళ్లీ ఇవాళ ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టిన తర్వాత ప్రజాస్వామ్యంలో ధర్నాలు చేస్తాం అంటూ మాట్లాడడం ఒకరకంగా కేసిఆర్ కు తెలిసి వచ్చింది అని చెప్పక తప్పదు..**

**మొత్తానికి మాజీ సీఎం కేసీఆర్ గుక్క తిప్పుకోకుండా అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూనే అసలైన సమాధానాన్ని దాటవేస్తూ తన బిడ్డ లిక్కర్ కేసులో అన్యాయంగా జైల్లో మగ్గుతుందని కచ్చితంగా కడిగిన ముత్యంల బయటకు వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు... ఇప్పటికే హౌస్ అవెన్యూ కోర్టు మరికొంత కాలం జ్యూడిషల్ కస్టడీకి కవితను పంపించిన విషయం మనందరికీ తెలిసిందే.. తెలంగాణ ఉద్యమ నేత కేసిఆర్ కూతురుగా తెలంగాణ బతుకమ్మగా వెలుగొందిన కల్వకుంట్ల కవిత లిక్కర్ కేసులో ఇరుక్కోవడం కేసిఆర్ కు మింగుడు పడకుండా ఉందనేది బహిర్గతమైంది. ఇక కాళేశ్వరం ప్రాజెక్టుకి డిజైన్ చేసింది అంత ఇంజనీర్లే నాకు ఇంజనీరింగ్ భాష రాదు నేను కేవలం వ్యూహకర్తనే అంటూ మాట దాటవేసి ప్రయత్నాన్ని చేశాడు. మొత్తానికి కేసీఆర్ తన అహంకారాన్ని తగ్గించుకొని ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీలో కూర్చుని ప్రజలకు ఏం కావాలో నేను అది చేస్తా అని చెప్పడం ఒక భాగం అయితే మరొకవైపు ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టి నెక్స్ట్ సీఎం నేనే అవుతానని చెప్పడం అందర్నీ ఒకంత ఆశ్చర్యపరిచింది...**

ఎందుకంటే ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ప్రమాణస్వీకారానికే రాని కెసిఆర్ ఎట్టకేలకు ప్రమాణ స్వీకారం చేసి ప్రతిపక్షం పార్టీలో కూర్చొని శాసన సభ సమావేశాలకు మాట్లాడాల్సిన కేసీఆర్ మాట్లాడకపోగా ఎలక్షన్లో తన రాజకీయ చతురతను చూపిస్తూ ఏకంగా అధికార కాంగ్రెస్ పార్టీ నేతలే దాదాపు 20 25 మంది నాకు టచ్ లో ఉన్నారు అన్నట్టు తన రాజకీయ దుర్బుద్ధిని ప్రకటించుకున్నాడు... అంటే ప్రత్యర్థి రాజకీయ నాయకులను ఎలా దెబ్బ కొట్టాలో తెలిసిన కేసీఆర్ ఎలాగైనా సరే కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని పూలదోయాలనే ఉద్దేశంతో ఉన్నట్టు స్పష్టంగా ఇక్కడ అర్థమైంది.. పట్టుమని నాలుగు నెలలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ముప్పు తిప్పల పెట్టాలని యువసేన తోటే బస్సు యాత్రకు శ్రీకారం చుట్టాడు కేసీఆర్....

మొత్తానికి ఏ ప్రశ్న అడిగినా తెలంగాణ హిస్టరీని కెసిఆర్ ఒక మిస్టరీగా చెబుతూ కేసీఆర్ అంటే తెలంగాణ తెలంగాణ అంటే కెసిఆర్ అన్న విధంగా మరొకసారి ఆయన నిర్లజ్జగా ఒప్పుకున్నారు..

ఏదేమైనా నాలుగు గంటల పాటు సాగిన కేసీఆర్ ఇంటర్వ్యూలో ఆయన అన్ని రాజకీయ పార్టీలను స్వీట్ గా విమర్శిస్తూనే చురకలు పెడుతూ మళ్లీ అధికారంలోకి నేనే వస్తా నేనే ముఖ్యమంత్రి అవుతానే సంకేతాలను బలంగా తెలంగాణ ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాడు. పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికల్లో వచ్చే ఫలితాలపై కేసీఆర్ రాజకీయ ప్రభావం పడనుంది అనేది నగ్న సత్యం... పార్లమెంటు ఎన్నికల రిజల్ట్ తర్వాత కెసిఆర్ బృందం కనుమరుగైపోతుందో లేదంటే ఎక్కువ ఎంపీ సీట్లు గెలిచి తిరిగి పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడుతుందో కాలమే నిర్ణయించాలి.



✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత
గాయకులు, సామాజిక ఉద్యమకారులు

## సీఎంకు సవాల్ విసిరిన మాజీమంత్రి





ఆగష్టు 15 లోపు రుణమాఫీ చేయడం నిజమైతే, ఆరు హామీలు అమలు చేయడం నిజం అయితే అమరవీరుల స్థూపం వద్దకు రా.. రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో పెడదామన్నారు. నువ్వు చెప్పినవి అమలు చేస్తే తన రాజీనామా లేఖను ఆ మేధావులు, స్పీకర్కి ఇస్తారు. ఒకవేళ చేయకుంటే నీ రాజీనామా లేఖను గవర్నర్కు ఇస్తారని తెలిపారు. నువ్వు మాట మీద నిలబడే వాడివి అయితే రా అంటూ సవాల్ విసిరారు. ఉద్యమ కారులు అంటే బిఆర్ఎస్ పార్టీ అని కొనియాడారు. బీఆర్ఎస్ నాయకులను చూస్తే ఎండ కూడా బయపడుతున్నది అంటూ తమ శక్తి, స్థాయి గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 25 ఏళ్ళుగా మెదక్లో గులాబి జెండా ఎగురుతున్నది. ఇతర జెండాలేవీ ఎగురలేదని గుర్తు చేశారు. మెదక్ జిల్లా గులాబి అడ్డా. మళ్ళీ బిఆర్ఎస్ గెలువబోతున్నదని జోస్యం చెప్పారు. 10 ఎళ్ళలో కేసీఆర్ ఏం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అడుగుతున్నారు. కేసీఆర్ వల్లనే జిల్లా అయ్యింది. కొత్తగా నిర్మించిన కలెక్టరేట్ భవనం నిర్మించబడిందని చెప్పారు. కాబట్టే నామినేషన్కు మెదక్కు వచ్చినట్లు తెలిపారు. మెదక్ను ఇందిరా గాంధీ అభివృద్ధి చేసిందని పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. సందర్భం వచ్చినప్పుడల్లా పేగులు మెడలో వేసుకుంటా అంటున్నారు. అలా రాక్షసులు వేసుకుంటారని, సీఎం రేవంత్ తన స్థాయిని తగ్గించుకొని మాట్లాడుతున్నారన్నారు. మెదక్ అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు సీఎం రేవంత్కు లేదని చెప్పారు. తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి, మెడికల్ కాలేజీలు తెచ్చింది కేసీఆర్ అని ఈ సందర్భంగా మరోసారి చెప్పారు. అందమైన నాలుగు లైన్ రహదారి తీసుకు వచ్చింది బీఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు.

వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ అమలు అని బాండ్ పేపర్ మీద రాసారు. ఇప్పుడు బాండ్ పేపర్ పరువు తీశారు అని ఎద్దేవా చేశారు. ఈ ముఖ్యమంత్రికి తన ఎత్తు గురించి ఉన్న ధ్యాస రైతుల సమస్య పట్ల లేదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 200 పైగా రైతులు చనిపోయారు. ఆటో కార్మికులు 30 మంది చనిపోయారని.. వారిని పరామర్శించకుండా ఢిల్లీలో తిరుగుతారని కౌంటర్ వేశారు. బిజెపి రఘునందన్ మాటలు నమ్మడమంటే నీళ్లు లేని బావిలో దూకడమే అని విమర్శించారు. దుబ్బాకలో అలాగే మాట్లాడితే అక్కడ ప్రజల బుద్ధి చెప్పారని తెలిపారు. బిజెపి ఏ వర్గాలకు మేలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ గెలిస్తేనే కాంగ్రెస్ వాళ్ళ మెడలు ఒంచడం సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ వాళ్లను భూమి మీద దించాలంటే వెంకట్రామ రెడ్డిని గెలిపించాలని కోరారు

# కెసిఆర్ గ్రేటర్ హైదరాబాద్ ను అభివృద్ధి చేసింద్రు



✍ **జయభేరి, ఉప్పల్ :**

ఎల్బీనగర్ నుంచి కూకట్ పల్లి వరకు మెట్రో రైల్లో ప్రయాణించిన మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కూకట్ పల్లి చేరుకోగానే కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంబుపూర్ రాజుగారు, కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్వాగతం పలకడం జరిగింది. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఆనాడు కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు 10 ఏళ్ల పాలనలో గ్రేటర్ హైదరాబాద్ ను అభివృద్ధి చేసింద్రు. హైదరాబాదుకు లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి హైదరాబాద్ డెవలప్ చేసింద్రు.. కావున మల్కాజిగిరి ప్రజలారా ఆలోచించండి ఆగం కాకండి కారుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరుతున్నాను.

# మల్కాజిగిరిలో రాగిడి గెలుపు ఖాయం

» భాస్కర్ యాదవ్




✍ **జయభేరి, మేడ్చల్ :**

మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ అన్నారు. గురువారం మేడ్చల్ పట్టణంలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన కేసీఆర్ కు మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాన్ని బాగుమతిగా ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మర్రి దీపికా నర్సింహారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణుచారి, కౌన్సిలర్లు హరికృష్ణ, కౌడే మహేష్, గణేష్, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, సందీప్ గౌడ్, రవి కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ప్రభుత్వం సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారింది

✍ **జయభేరి, మేడ్చల్ :**

మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని మేడ్చల్ మున్సిపాలిటీలో ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని. ఈ ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు మన స్థానిక నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని తెలియచేశారు చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని, మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దీపిక నరసింహారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, పార్టీ అధ్యక్షులు శేఖర్ గౌడ్, జనరల్ సెక్రెటరీ విష్ణుచారి, కౌన్సిలర్లు తుడుం గణేష్, జంగా హరికృష్ణ యాదవ్, సందీప్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఎన్ నాగరాజ్ ముదిరాజ్, కౌడెం మహేష్, నవీన్ రెడ్డి, మహిళా నాయకురాలు శారద, వసంత, పద్మ, వై శారద, ఉద్యమకారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బస్తీవాసుల సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తా..

» మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



✍ **జయభేరి, ఉప్పల్ :**

రామంతపూర్ డివిజన్, నేహ్రూనగర్, బద్ది పొచమ్మ అలయం ప్రత్యేక పూజలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. రామాంతపూర్ డివిజన్, నెహ్రూనగర్, ఇంద్రానగర్ లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది, బస్తీవాసులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, వారి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాను అని చెప్పారు. కారు గుర్తుకు ఓటు ఓటు వేసి గెలిపించాలని స్థానికులను కొరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు, బాబు యాదవ్, పాలకూరి శ్రీకాంత్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి, కొప్పు నర్సింగ్ రావు, సురం శంకర్, చాంద్ పాషా, బొసాని పవన్, తుట్ నరసింహ, డాన్ శ్రీను, శంకర్ అన్న, శ్రీకాంత్ గౌడ్, ఫయాజ్, సాలార్, సంధ్య, జానకి, స్వప్నా, రాధమ్మ, కుర్న లక్ష్మి, మంజుల, భాగ్య, సబితా, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అతివేగానికి నిండు ప్రాణం బలి

» మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ ఓ ఆర్ ఆర్ వద్ద ఘటన

» కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

✍ **జయభేరి, ఏప్రిల్ 25 :**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ ఓఆర్ఆర్ వద్ద చోటుచేసుకుంది, శామీర్ పేట్ కు చెందిన ఎండి. మోహిన్ అనే వ్యక్తి చికెన్ సెంటర్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా గత రాత్రి ఓ బస్సు అతివేగంగా వచ్చి మోహిన్ ను ఢీకొట్టింది. ఈ ఘటన లో తీవ్రంగా గాయపడిన మోహిన్ ను 108 వాహనంలో గాంధీ ఆస్పత్రి కి తరలించారు. కాగా ఈ ప్రమాదం పై విచారణ చేపట్టిన పోలీసులు లార్స్ ల్యాబ్ బస్సు డ్రైవర్ అతివేగంగా బస్సు నడపడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకుందని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు వెల్లడించారు.

# మీ అందరికీ అందుబాటులో ఉంటా...

✍ **జయభేరి, కంటెన్మెంట్ :**



మల్కాజిగిరి పార్లమెంట్ మల్కాజిగిరి నియోజకవర్గం మర్రి రాజశేఖర్ రెడ్డి కార్యాలయంలో ముఖ్య నాయకుల పార్టీ నాయకుల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటెన్మెంట్ అభ్యర్థి నివేధిత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కంటెన్మెంట్ బోర్డు సభ్యులు మాజీ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మల్కాజిగిరి ప్రజలారా ఆలోచించండి ఆగం కాకండి నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి మల్కాజ్ గిరి ని అభివృద్ధి చేసి చూపిస్తా మీ అందరికీ అందుబాటులో ఉంటా కారు గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధి చేసుకుందాం.



# అక్రమంగా డంపు చేసిన 32 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం

» దేవరకొండ డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్

✍ **జయభేరి, దేవరకొండ :**

పట్టణ జంగాల కాలనీలోని ఖాళీ స్థలంలో అక్రమంగా డంపు చేసిన 32 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని దేవరకొండ డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్ పట్టుకున్నారు. జంగాల కాలనీలోని బొంతలు కొట్టేవాళ్ళు గ్రామ గ్రామ తిరిగి బొంతలు కొడితే కొందరు బియ్యం ఇచ్చారని అధికారులతో వారు తెలిపారు. ఈ సందర్భంగా డిటిసిఎస్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఏది ఏమైనా ఈ బియ్యాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నో డబ్బులు వెచ్చించి నిరుపేదలకు ఇస్తుందని, కాబట్టి ఇలా డంపు చేసి పెట్టడం చట్ట విరుద్ధమని, బొంతలు కొట్టినచో మీరు డబ్బులు మాత్రమే తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో బియ్యం తీసుకోకూడదని కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. ఇట్టి 32 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేసి సేఫ్ కస్టడీ కొరకు గోదాంలో భద్రపరచడం జరిగిందని అన్నారు.

# ఒక అనాధ తల్లిని వృద్ధాశ్రమానికి పంపించినారు



✍ **జయభేరి, దేవరకొండ :**

హనుమాన్ నగర్ లో ఒక అరుగు మీద కూర్చొని బాధపడుతున్న అనాధ తల్లిని గమనించిన దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ వారు ఆమె వద్దకు వెళ్లి వివరాలడగా ఏమి చెప్పలేని పరిస్థితిలో ఉన్న ఆమెను వెంటనే ఆటోలో ఎక్కించుకొని మహాలక్ష్మి వృద్ధాశ్రమానికి వెళ్లి అధ్యక్షురాలు సంధ్యా రెడ్డికి అప్పగించడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు NVT మాట్లాడుతూ నవ మాసాలు మోసి పెంచిన కన్నతల్లులని ఇలా వదిలేయడం అన్నది మాతృ ద్రోహం అని, చిన్నప్పుడు మనం ఎంత అల్లరి చేసినా, ఎన్ని తప్పులు చేసినా, కడుపులో దాచుకొని విసుకు చెందకుండా పెంచి పెద్ద చేసిన వారిని రెక్కలు వచ్చిన తర్వాత మనమెందుకు వదిలేయాలి. మన కన్న తల్లిదండ్రులు 60 ఏళ్లు దాటిన తర్వాత చిన్నపిల్లల గా ప్రవర్తిస్తారు అలాంటప్పుడు మనం ఎందుకు విసుక్కోవాలి మనకెందుకు లేదా ఓపిక అనేది ఒక్కసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ తల్లికి సంబంధించిన వారు వచ్చి తీసుకెళ్లవలసిందిగా కోరుచున్నాము అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి మహిళ వృద్ధాశ్రమం అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, SBI శ్రీనయ్య, కరాటే మాస్టర్ శ్రీను, ఆకాష్, డాన్స్ మాస్టర్ జగన్, చక్రపాణి, నరసింహ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ఎత్తైన ప్రదేశానికి దేవరకొండ వాసి అజీజ్



✍ **జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణానికి చెందిన అజీజ్ అత్యంత ఎత్తైన 11649 ఫీట్లు ఎత్తులో గల జోజిలా పాస్ కు చేరుకున్నాడు. ఇది భారతదేశంలోనే పొడవైన రోడ్డు టన్నెల్, అంతేకాకుండ పొడవైన బై డైరెక్షన్ టర్నల్. ఇక్కడ ఉష్ణోగ్రత చాలా తక్కువగా ఉంటుంది ఈ ప్రదేశాన్ని జీరో పాయింట్ అని కూడా పిలుస్తారు. దేవరకొండ నుంచి బైక్ పై కేవలం 6 రోజుల్లో అక్కడికి వెళ్లిన అజీజ్ పర్వతాన్ని అధిరోహించాడు. అంతేకాకుండా జోజిలా టన్నెల్ సోనామార్గ్, కార్గిల్ మధ్యన ఉన్న జోజిలా ఘాట్స్లో సముద్రమట్టానికి 14.2 కిలోమీటర్ల మేర శ్రీనగర్ లేహ్లను కలుపుతూ 9.5 మీటర్ల వెడల్పు, 7.57 మీటర్ల ఎత్తుతో రెండు వరుసల్లో నిర్మిస్తున్న టన్నెల్ కావడం విశేషం. హిమాలయాల్లో భారత కేంద్ర పాలిత ప్రాంతమైన లడఖ్ లో ఉన్న ఎత్తైన పర్వత శిఖరం కి చేరిన అజీజ్ కు సోషల్ మీడియాలో పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# నిన్ను ఎలా గద్దె ఎక్కించారో.. అలానే దింపుతారు.

- తప్పకుండా తెలంగాణ ప్రజలు 13వ తేదీన మీకు ఛార్జిషీట్ పెడతారు
- బోఫోర్స్ స్కాం లేనందుకా? కోల్ స్కాం లేనందుకా? 2 జి స్కాం లేనందుకా?
- మనలను గోల్ మాల్ చేసిన రేవంత్ ను ఇప్పుడు గోల్మాల్ చెయ్యాలి

**జయభేరి, మల్కాజిగిరి :**



కేసీఆర్ మాటలతో కాలం గడిపినట్టే రేవంత్ కూడా కాలం గడుపుతున్నాడు. రేవంత్ రెడ్డి... తప్పకుండా తెలంగాణ ప్రజలు 13వ తేదీన మీకు ఛార్జిషీట్ పెడతారు. నిన్ను ఎలా గద్దె ఎక్కించారో.. అలానే దింపుతారు. మొన్నటివరకు ఉన్న ఆర్థిమమంత్రి కూడా నేను చేసినట్టే ఆగస్ట్ 15 లోపు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అన్నారు మల్కాజగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్. నేను కూడా ఛాలెంజ్ చేస్తున్నా.. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలుచేస్తే ముక్కునేలకు రాస్తా. ఆయన నాలుకకి నరం లేకుండా మాట్లాడితే ప్రజలు కర్రుకాల్చి వాతపెడతారు. మోదీ మీద, బీజేపీ మీద ఎందుకీ ఛార్జిషీట్.. 370 ఆర్టికల్ రద్దు చేసి ప్రాణాలు కాపాడి, జమ్మూ కాశ్మీర్లో శాంతి నెలకొల్పినందుకా... దేశంలో బాంబుల మోతలు లేకుండా చేసినందుకా చార్జ్ షీట్.

భారత ప్రజల విశ్వాసం మేరకు రామమందిరం నిర్మించి ఇచ్చినందుకా చార్జ్ షీట్. పేదవారికి సొంత ఇంటి కల నెరవేరుస్తూ 4 కోట్ల ఇల్లు కట్టినందుకా చార్జ్ షీట్. బోఫోర్స్ స్కాం లేనందుకా? కోల్ స్కాం లేనందుకా? 2 జి స్కాం లేనందుకా? కాంగ్రెస్ హయాంలో తల దించుకొనేలా చేస్తే.. తల ఎత్తుకునేలా చేసింది బీజేపీ. మోదీ కి మా ఓటు అని ప్రజలందరూ నిర్ణయించుకున్నారు.

రుణమాఫీ, 500 బోనస్ ఇవ్వలేదు. పంటలు ఎండుతున్నాయి, మోటర్లు కాలుతున్నాయి. ఆడపిల్లలకు స్కూటీ ఇస్తా అన్నారు.. పెన్షన్ పెంచితా అన్నారు.. కళ్యాణ లక్ష్మికి తులం బంగారం, మహిళలకు 2500, గొల్లకూరుమలకు 12 వేలు, కూలీలకు 12 వేలు ఇస్తా అన్నారు ఒక్కటన్నా ఇచ్చారా? కేసీఆర్ నే లక్ష రూపాయల రుణమాఫీ చెయ్యలేదు... నిరుద్యోగ భృతి ఇవ్వలేక పోయారు. అవే చేయలేనప్పుడు రేవంత్ రెడ్డి లక్ష కోట్ల విలువైన హామీలు ఎలా నెరవేరుస్తారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిమీద సోయిలేకుండా హామీలు ఇచ్చారా? సీఎం అవుతా అని అనుకోలేదు అందుకే అన్ని హామీలు ఇచ్చారు.

మనలను గోల్ మాల్ చేసిన రేవంత్ ను ఇప్పుడు గోల్మాల్ చెయ్యాలి. వరంగల్ గడ్డ మీద ఎగిరేది కాషాయ జెండా. 12 సీట్లుబీజేపీ గెలుస్తుంది. రేవంత్ రెడ్డి నీ డబ్బు సంచులు, మద్యం సీసాలు, తాల్ బోల్ మాటలు చైతన్యవంతం అయిన ప్రజలను ఏమీ చెయ్యలేవు. BRS కి ఓటు వేస్తే వృథా అవుతుంది. 40 సీట్లున్న రాహుల్ ప్రధాని అయ్యేదిలేదు. 543 సీట్లలో 280 రావాలి.. కాంగ్రెస్ దేశవ్యాప్తంగా 280 సీట్లలోనే పోటీ నే చేయడం లేదు మరి ఎలా ప్రధాని అవుతారు. ఈ రాష్ట్రంలో మళ్ళీ ఏ ఎన్నిక జరిగినా గెలిచేది బీజేపీ. రాబోయే కాలంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిది బీజేపీనే. మోదీనీ నన్ను గెలిపించండి మల్కాజిగిరిని సంపూర్ణ అభివృద్ధి చేసి చూపిస్తాం. మీకు 24 గంటలు అందుబాటులో ఉంటా.. మల్కాజగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపిస్తాం

- కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ
- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి అపూర్వస్పందన

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ జిల్లా,నియోజకవర్గ కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మా రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్ తో కలిసి గడప గడపకు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ.. మేడ్చల్ పట్టణంలో గల పలు గల్లీలల్లో,కాలనీలల్లో,మార్కెట్ లో బి ఆర్ ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ కౌడే మహేష్ కురుమ ,అత్వెల్లి అర్చన సందీప్ గౌడ్, తుడుం గణేష్, మర్రి శ్రీనివాస్ రెడ్డి, జంగా హరికృష్ణ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి, మహమ్మద్ మహబూబ్ ఆలీ, మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాసురాది భాస్కర్ యాదవ్, మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కౌడే నాగేందర్ కురుమ, మేడ్చల్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శానాల విష్ణుచారి, మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి పెంజర్ల భాస్కర్ యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ ఆబెద్, మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అత్వెల్లి సందీప్ గౌడ్, ప్రభాకర్,మండల ఈశ్వరయ్య,గడ్డం రాజు, బత్తుల మల్లేష్, దొంతరబోయిన శంకర్, రఘు, శ్రీకాంత్,



చంద్రారెడ్డి, నాచారం మహేష్ యాదవ్, మర్రి విక్రం రెడ్డి, ప్రతాప్ చారి, బాబు గౌడ్, రవి, అశోక్, నాగార్జున రెడ్డి, రఘు, నాగరాజు, ధృవరాజ్, నవీన్, శివ, యాదగిరి, చంటి, సాయి, బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు,నాయకులు,కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.







# హైదరాబాద్ నరమేధ చిత్రం రజాకార్

- సమీక్ష రేటింగ్ 4.0/5.0

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 25:**




రజాకార్ చిత్ర సమీక్ష : మకరంద్ దేశ్పాండే చిత్రం హైదరాబాద్ మారణహోమం యొక్క సున్నితమైన అంశాన్ని టచ్ చేయడానికి బోల్డ్ ప్రయత్నం చేస్తుంది...

భారతదేశంలో, సినిమాలు తరచుగా వినోదం కోసం రూపొందించబడ్డాయి. ఏది ఏమైనప్పటికీ, వీక్షకులకు ముఖ్యమైన చారిత్రక వాస్తవాల సమాచారాన్ని అందించే కొన్ని సినిమాలు మాత్రమే ఉన్నాయి, వాటిలో కోర్కెలు కదిలించి, లోతుగా ఆలోచించేలా చేస్తాయి. అలాంటి సినిమా రజాకార్. వెండి తెరపై పై సినిమాను చూడటం మంత్రముగ్ధులను చేసే అనుభూతిని కలిగిస్తుంది, కానీ OTTలో చూసే అవకాశం లభించడం కూడా అద్భుతమైన విషయం. మీరు ఏప్రిల్ 26, 2024న Zee 5లో రజాకార్ని చూడాలని ఎదురు చూస్తున్నప్పుడు, సినిమా చూడదగ్గద కాదా అని చూద్దాం.

ఇదిగో రివ్యూ: రజాకార్ రివ్యూ యాటా సత్యనారాయణ దర్శకత్వం లో చేసిన సినిమా రజాకార్ భారతీయుల ముఖ్యమైన చరిత్రను సినిమా తెరపైకి తెస్తుంది. భారతదేశం స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న సమయంలో స్థానిక హిందూ జనాభాపై ముస్లిం పాలకుల దౌర్జన్యాల కథను ఈ చిత్రం చాలా పదునైన రీతిలో వర్ణిస్తుంది. ఇప్పటి వరకు, స్వాతంత్ర్యం సమయంలో జమ్మూ & కాశ్మీర్లో జరిగిన పోరాటం గురించి చాలా మందికి మాత్రమే తెలుసు, కానీ ఈ చిత్రం హైదరాబాద్కు సంబంధించిన కథను చెబుతుందని స్పష్టత ఇచ్చింది. భారత్లో విలీనం కావడానికి హైదరాబాద్కు ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి? భారత్లో విలీనం కావడానికి వారు ఏమి చేశారు? అన్నింటికీ సినిమాలోనే సమాధానం ఉంటుంది. హైదరాబాద్ స్వాతంత్ర్య విజయంలో హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలకమైన మరియు చైతన్యవంతమైన పాత్రను ఎలా పోషించారనేది సినిమాలో అద్భుతంగా చూపించబడింది. నిజాంల క్రూరత్వం నుండి హిందువుల పోరాటం వరకు, సినిమాలు కొన్ని సున్నితమైన మరియు అవమానకరమైన అంశాలను స్పృశిస్తాయి. హిందువులను ఎంత క్రూరంగా చంపి, అవమానించారో నిస్సందేహంగా ప్రేక్షకుల కళ్లలో నీళ్లు తెప్పిస్తాయి. కృతజ్ఞతగా కథ చివరికి అనాగరికతకు వ్యతిరేకంగా హిందువులు ఎలా ప్రతీకారం తీర్చుకున్నారో చూపిస్తూ ఉత్తేజకరమైన మలుపు తీసుకుంటుంది. రజాకార్ యాక్టర్స్ పెర్ఫార్మెన్స్ రాజ్ అర్జున్ సినిమాలో అత్యద్భుతంగా నటించాడు. రజాకార్ కాసిమ్ రిజ్వీ పాత్రను ద్వేషించేలా అతని నటన ఆ పాత్రకు న్యాయం చేస్తుంది. మరోవైపు, నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాత్రలో మకరంద్ దేశ్పాండే క్రూరత్వాన్ని తెరపై చిత్రీకరించడంలో అద్భుతంగా పనిచేశాడు. ఇక సినిమాలో అనసూయ భరద్వాజ్, బాబీ సింహా, అనసూయ, వేదిక, ఇంద్రజ, అర్నవ్ చౌదరి కీలక పాత్రలు పోషించారు. రజాకార్ మ్యూజిక్ తెలుగులో పాటలను విడుదల చేయడంతో పాటు, దాని హిందీ వెర్షన్ను కూడా మేకర్స్ విడుదల చేశారు. కైలాష్ ఖేర్ రచించిన 'జిందా హై తు' పాట మీ భావోద్వేగాన్ని బయటకు తెస్తుంది, హిందువుల మరణానికి బాధగా ఉంటుంది. శంకర్ మహదేవన్ పాడిన చలో రే సాథీ దేశం పట్ల మీ అంకితభావాన్ని మరియు ప్రేమను బయటకు తెస్తుంది. మకరంద్ దేశ్పాండే జీవిత చరిత్ర ఫిల్మోగ్రఫీ రాబోయే సినిమాల ఫ్యాన్ ఫోటోల వీడియోల అవార్డులు రజాకార్ తుది తీర్పు రజాకార్కు 5లో 4 వచ్చాయి. ఈ సినిమా కథలో మునిగిపోతుంది. ఇంకా చాలా మంది బహిరంగంగా చెప్పని కథను రజాకార్ చెప్పాడు, కాబట్టి, సినిమా మొత్తం ఆనాటి రజాకారుల రాక్షస పాలనను వారి దౌర్జన్యాలను తిప్పికొట్టిన వైనాని తెరపై చూపి స్తుంది.



## ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం

- పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిఎల్వో లతో సమావేశమైన తూముకుంట మున్సిపల్ కమిషనర్
- ఓటర్లకు స్లిప్ లు అందించే బాధ్యత బిఎల్ వో లదే

**జయభేరి, ఏప్రిల్ 25:**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట్ గోపాల్ మున్సిపల్ పరిధి లోని బిఎల్ వో లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఓటర్లకు అందచేసే ఓటర్ స్లిప్ లను పంపిణీ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఓటర్లు తమకు ఓటర్ స్లిప్ లు రాని పక్షంలో సంబంధిత బి ఎల్ వో లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ వో సూపర్ వైజర్, బి ఎల్ వో లు పాల్గొన్నారు.

## ఈ నెల 30 వరకు ఆస్తి పన్ను చెల్లించాలి

- ఆస్తి పన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందండి - తుంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్




**జయభేరి, ఏప్రిల్ 25:**

ఆస్తి పన్ను చెల్లించే వారు ఈ నెల 30 లోపు చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని తుంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ సూచించారు. 2024 25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను చెల్లించని వారు ఈ నెల 30 వ తేదీ లోపు చెల్లించాలని కోరారు. కాగా దేవర యాంజాల్ లోని జీవీకే ఈఎంఆర్ఐ వారు రూపాయలు 13.11 లక్షలు, ఇతరులు రూ. 6.81 లక్షలు చెల్లించగా మొత్తం ఒకరోజు కలిపి 19.92 లక్షలు వసూలు అయినట్లు వివరించారు. కాగా ఇప్పటివరకు చెల్లించని వారు ఈ 5 రోజుల్లోగా చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీకే ఈఎంఆర్ఐ ప్రతినిధులు, మున్సిపల్ డిప్యూటీ ఈ ఈ సునీత, బిల్ కలెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని విన్నపం

- మేడ్చల్ జిల్లా జగ్గంగూడ లోని ఓ వెంచర్ సమీపంలో అక్రమంగా వెలసిన గోడ
- రహదారిని కబ్జా చేసి గోడను నిర్మించారని పలువురి ఆరోపణ



**జయభేరి, ఏప్రిల్ 25:**

మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడ గ్రామంలోని సర్వే నెంబర్ 6 లో గల 3.5 ఎకరాల వ్యవసాయ భూమిని 2016 సంవత్సరంలో ఇర్రి రవీందర్ రెడ్డి నుండి మహిపాల్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సురేఖ రెడ్డి కొనుగోలు చేశారు. అయితే ఈ భూమిలోకి వెళ్లాలి అంటే పక్కనే ఉన్న సర్వే నెంబర్ 4 లో గల కేటీఆర్ వెంచర్ నుండి వెళ్ళాలి. అయితే వీరు సర్వేనెంబర్ 6 లో గల 3.5 ఎకరాల భూమిని కొనుగోలు చేసేటప్పుడే సర్వేనెంబర్ 4 లో గల కేటీఆర్ వెంచర్ల లోని 200 గజాల ఓపెన్ ప్లాట్లు కొనుగోలు చేశారు. అయితే అదే వెంచర్ లో జె. శ్రీ వాణి అనే మహిళకు సైతం ఇందులో ప్లాట్లు ఉన్నాయి. ప్రస్తుతం శ్రీ వాణి అనే మహిళ వారి వ్యవసాయ భూమిలోకి వెళ్లకుండా వెంచర్ లో ఉన్న లింక్ రోడ్ అయినటువంటి సిసి రోడ్డును రాత్రికి రాత్రే కబ్జా చేసి సీసీ రోడ్డును పగులగొట్టి అక్కడ అడ్డంగా గోడలు నిర్మించిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని వారు పేర్కొన్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై మీడియా ద్వారా జిల్లా కలెక్టర్ కు సైతం విన్నవించుకుంటున్నట్లు వారు తెలిపారు.

## కేసీఆర్ చేసిన అభివృద్ధి శ్రీరామ రక్ష



**జయభేరి, మేడ్చల్ :**

తెలంగాణాలో రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులకు శ్రీరామ రక్ష అని గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిదిలోని బసురేగడిలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణగా మార్చడాని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సీమాంధ్రుల కబంద హస్తాల నుంచి తెలంగాణను విడిపించి బంగారు తెలంగాణగా మారిస్తే నేడు వంద రోజుల్లోనే కాంగ్రెస్ ప్రజలను అతలాకుతలం చేసింది విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు అమరం హేమంత్ రెడ్డి, భేరి బాలరాజు, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, నాయకులు భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, సురేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పార్టీ అధ్యక్షులు
డా. ఈడా శేషగిరిరావు


పార్టీ ప్రధాన కార్యదర్శి
ఎమ్. రఘునాథ్ గౌడ్

# తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలకు ఆదార్ పార్టీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు

## పార్టీ అధ్యక్షులు డా. ఈడా శేషగిరిరావు వెల్లడి

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణలోని 17 పార్లమెంటు స్థానాలకు తమ పార్టీ అభ్యర్థులతో నామినేషన్లు దాఖలు చేయించినట్లు అలయెన్స్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ పార్టీ (ఆదార్ పార్టీ) అధ్యక్షులు డా. ఈడా శేషగిరిరావు తెలిపారు. మనమెంతో మనకంత, అందరికీ అధికారంలో భాగస్వామ్యం, బీసీ ముఖ్యమంత్రి, డబ్బు రహిత రాజకీయం అనే నినాదాలతో తాము ఆదార్ పార్టీ స్థాపించామని పేర్కొన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్. రఘునాథ్ గౌడ్, పార్టీ ఇతర నాయకులతో తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. ఈ 2024 సార్వత్రిక ఎన్నికలు దేశ భవిష్యత్తుని కొత్త పథంలోకి నడిపించేవిగా ఉంటాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం. రఘునాథ్ గౌడ్ మాట్లాడుతూ తమ పార్టీ మహిళలకి 33 శాతం, బీసీ ఎస్సీ ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం సీట్లను కేటాయించిందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యకులు, కోశాధికారులు కూడా పాల్గొన్నారు.


అదిలాబాద్ (ఎస్టీ)
మాలోత్ శ్యామ్లాల్ నాయక్


పెద్దపల్లి (ఎస్సీ)
అంబోజు సుమలత


కరీంనగర్
తాళ్లపల్లి అరుణ


నిజామాబాద్
యుగేందర్ గట్ల


జహీరాబాద్
చవగాని మణి


మెదక్
తల్లాడ నందకిషోర్


మల్కాజ్గిరి
సత్యం మాడే


సికింద్రాబాద్
తల్లాడ రాధా


హైదరాబాద్
జమీల్ సయ్యద్


చేవెళ్ల
యం. శ్రీదేవి


మహబూబ్ నగర్
తల్లాడ వెంకటేశ్వర్లు


నాగర్ కర్నూల్ (ఎస్సీ)
అంబోజు రవి


నల్గొండ
నాగ పుల్లారావు ఈడా


భువనగిరి
తాళ్లపల్లి రమేష్


వరంగల్ (ఎస్సీ)
అంబోజు బుద్ధయ్య


మహబూబాబాద్ (ఎస్టీ)
రఘువర్మ


ఖమ్మం
కుక్కల నాగయ్య గౌడ్



# విద్యుత్ కోతలున్నాయి.. రైతు బంధు లేదు

» బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

జయభేరి, కూకట్పల్లి :

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యాలయంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థితో కలిసి ఆరుగురు ఎమ్మెల్యేల మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రుణ మాఫీ చేయకపోవటం పై ప్రశ్నిస్తే., బెదిరించేలా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజలను మభ్య పెడుతున్నాడు. కేసీఆర్ హయంలో విద్యుత్ కోతలు అనేవి లేవు. నేడు కాంగ్రెస్ హయంలో విద్యుత్ కోతలు, రైతు బంధు సైతం సరిగ్గా అందటం లేదు. రేపు రాబోయే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలి. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఎల్బీ నగర్ లో మెట్రో ట్రైన్ ఎక్కి కూకట్పల్లి వరకు ప్రయాణం చేశాము. గత పది సంవత్సరాల్లో కేసీఆర్ కేటీఆర్ లు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అన్ని రంగాలలో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టారు. ప్రజలకు ఇబ్బంది కాకుండా ప్రయాణ సౌలభ్యం కోసం మెట్రో రైలును తీసుకొని వచ్చారు. చెరువులో ఉండే చేపలు మాయం అయ్యాయి.. చెరువులు ఎండిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరువు వచ్చింది. 4వేల రూపాయల పింఛను అని ఆశ చూపెట్టి ఉన్న 2 వేలు కూడా పోగొట్టారు. కాంగ్రెస్ వచ్చినప్పటి నుండి ప్రజలకు తాగు నీటి సమస్య మొదలయ్యింది. # ముఖ్యమంత్రికి, మంత్రులకు అడ్మినిస్ట్రేషన్ రావటం లేదు. పాలన చేయకుండా తిట్లతో కాలం వెళ్ళబుచ్చుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రియల్ ఎస్టేట్ రంగం కుదేలు అయ్యింది. కరోనా సమయంలో సైతం ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొలేదని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం. కాంగ్రెస్, బిజెపి పార్టీలు తమ అభ్యర్థులను ఇంపోర్ట్ చేసుకున్నారు. రాగిడి లక్ష్మారెడ్డి స్థానికుడు. రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించి కేసీఆర్ కు మల్కాజ్ గిరి సీటును బహుమతిగా ఇస్తామని అన్నారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ 14 సంవత్సరాలు కొట్లాడి తెలంగాణ తీసుకొని వచ్చి 10 సంవత్సరాల పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి బడుగు బలహీన వర్గాల ఉన్నతికి కృషి చేశారు. రేవంత్ రెడ్డి కొడంగల్ లో ఓడిపోయాక ... మల్కాజ్ గిరి ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చి యంపి గా గెలిచి, మోసం చేసి ఏ ఒక్క రోజు కూడా పార్లమెంటులో మాట్లాడింది లేదు. యంపి అయ్యాక పీసీసీ అధ్యక్షుడై అబద్ధాలు చెప్పి గెలిచి ముఖ్యమంత్రి అయ్యాడు. కేసీఆర్ పట్నం మహేందర్ రెడ్డి ఇంట్లో అందరికీ ఉద్యోగాలు కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మూడు నెలలో ఇప్పుడు యంపి ఉద్యోగం కోసం మహేందర్ రెడ్డి పార్టీ మారారు. బిజెపి అభ్యర్థి చెల్లని రూపాయి. సొంత నియోకవర్గంలో గెలవలేని వ్యక్తి ఇక్కడ యంపి గా పోటీ చేస్తున్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ లో మా యంపి కనపడటం లేదని గతంలో పోలీస్ స్టేషన్లలో ప్రజలు ఫిర్యాదు చేశారు. రానున్న ఎన్నికల్లో స్థానిక వ్యక్తినైనా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కంటోన్మెంట్ అభ్యర్థి నివేదిత మాట్లాడుతూ.. తన తండ్రి, సోదరి మరణాల తరువాత తనకు ఎన్నికల్లో పోటీ చేయటానికి కేసీఆర్ అవకాశం కల్పించారు. కేసీఆర్ హయంలో అభివృద్ధి ఎంతో జరిగింది. తన తండ్రి సాయన్న కంటోన్మెంట్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. తన తండ్రిని, సోదరిని ఏ విధంగా ఆదరించారో, తనని సైతం ఆదరించి ఓటు వేసి గెలిపించాలని అన్నారు.

# గోబెల్స్ ప్రచారం చేస్తున్న కేసీఆర్

» మంత్రి ఉత్తమ్ కుమార్



జయభేరి, హైదరాబాద్ :

మాజీ సీఎం కేసీఆర్ పదే పదే అబద్దాలతో గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. పదేండ్లు సీఎం గా పని చేసి పచ్చి అబద్ధాలు చెప్పారని నీటి పారుదల శాఖ, పౌర సంబంధాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నిజాలు చెప్పాలసిన బాధ్యత మంత్రులుగా మాపై ఉంది. విద్యుత్ విషయంలో 7 వేల మెగావాట్ల నుంచి 12 వేలకు పెంచామని చెప్పటం పచ్చి అబద్ధం. పదేళ్లలో వాళ్లు స్టార్ట్ చేసి పూర్తి చేసింది కేవలం భద్రాద్రి పవర్ ప్లాంట్. ఆది కూడా అవుట్ డెటెడ్. కాళేశ్వరం నేను రిపేర్ చేస్తా అని కేసీఆర్ అన్నాడు. కేసీఆర్ హయాంలోనే కదా అది నాశనం అయ్యింది. కాళేశ్వరం మీద 95 వేల కోట్లు ఖర్చు చేశారు. పూర్తి చేయాలంటే 1.5 లక్షల కోట్లు అవుతుందని అన్నారు.

మేడిగడ్డ కుంగింది అక్టోబర్ 21, 2023 న. మేము అధికారంలోకి వచ్చింది డిసెంబర్ 7 న. కుంగిన 45 రోజులకు కూడా కేసీఆర్ నోరు మెదపలేదు. ప్రాజెక్టు కుంగిన తర్వాత నీళ్లు వదిలింది మీరే, కానీ నెపం మాపై నెడుతున్నారు. 104 ఎమ్మెల్యేల నుంచి 39 కు పడిపోయారు. అందులో నుంచి 25 మంది కాంగ్రెస్ లోకి వస్తున్నారు. ఎంపీ సీట్లు బిఆర్ఎస్ కు ఒక్కటీ రాదని అన్నారు. కృష్ణా నదీ జలాల విషయంలో కేసీఆర్ దారుణ మోసం చేశారు. మొత్తం ఉమ్మడి ఏపీ లో కృష్ణాలో 811 టీఎంసీ లలో ఉంటే రాష్ట్ర విభజన తర్వాత 299 టీఎంసీలకు ఒప్పుకొని తెలంగాణ కు తీరని నష్టం చేశారు. కేసీఆర్ ఒప్పందం వల్ల ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలకు నష్టం జరిగింది. కేసీఆర్ హయాంలో 7031 వరి కొనుగోలు కేంద్రాలు పెడితే మేము 7200 కేంద్రాలు పెట్టాం. గతేడాది కంటే ఈ సారి 15 రోజులు ముందే కొనుగోలు సెంటర్లు ఓపెన్ చేశామని అన్నారు.



## పిల్లలపై ప్రభావం చూపించే
# తండ్రి ఆహారపు అలవాట్లు

**తండ్రి ఆహారపు అలవాట్లు అతనికి పుట్టిన పిల్లలపై చాలా ప్రభావాన్ని చూపిస్తాయని కొత్త అధ్యయనం తేల్చింది. కొడుకుపై ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తాయో, కూతురుపై ఎలాంటి ప్రభావానికి కారణం అవుతాయో పరిశోధనకర్తలు చెబుతున్నారు.**

తండ్రి తినే ఆహారం అతని కొడుకులు, కూతుళ్ళపై ఎంతో ప్రభావాన్ని కలిగిస్తాయని తాజా అధ్యయనం తెలిసింది. ఈ కొత్త పరిశోధన ప్రకారం తండ్రి ఆహారపు అలవాట్లు అతని పుట్టే కొడుకుల్లో మానసిక ఆందోళన స్థాయిలను పెంచుతాయని, అలాగే కుమార్తెలలో జీవక్రియలను ప్రభావితం చేస్తాయని చెబుతోంది.

ఆస్ట్రేలియాలోని సిడ్నీ విశ్వవిద్యాలయంలో శాస్త్రవేత్తల బృందం ఈ అధ్యయనాన్ని నిర్వహించింది. మగ ఎలుకలపై ఈ పరిశోధనను చేసింది. మగ ఎలుకలకు తక్కువ ప్రోటీన్లు, అధిక కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారాన్ని కొంతకాలం పాటు తినిపించారు. ఆ మగ ఎలుకలకు పుట్టిన మగసంతానం ఎక్కువ ఆందోళనకు గురవుతున్నట్టు కనిపెట్టారు. ఇక అధిక కొవ్వు ఆహారం తినిపించిన మగ ఎలుకలకు పుట్టిన కుమార్తెలలో జీవసంబంధమైన మార్పులు కనిపించాయి. దీన్ని బట్టి తండ్రి తినే ఆహారం పుట్టబోయే పిల్లలపై ప్రభావాన్ని చూపిస్తుందని కనుగొన్నారు.

**ఎలుకలపైనే ఎందుకు?**

మనిషిపై ఎలాంటి ప్రయోగం చేయాలన్నా మొదట ఎలుకలపైనే శాస్త్రవేత్తలు ఆ ప్రయోగాన్ని చేస్తారు. మార్కెట్లో కొత్త ఔషధాన్ని లేదా వ్యాక్సిన్ మొదటిగా ప్రయోగించేది ఎలుకలపైనే. ఆ తర్వాతే మనుషులపై ఆ ప్రయోగాల్ని నిర్వహిస్తారు. మనుషుల్లాగే ఎలుకలకు అనేక వ్యాధులు సోకుతాయి. అలాగే శారీరక భాగాలు కూడా ఒకేలా పని చేస్తాయి. 95% జన్యువులు మనుషులు, ఎలుకలలో ఒకేలా ఉంటాయి. అందుకే మొదట ఎలుకల పైనే పరిశోధనలన్నీ జరుగుతాయి. మానవుడి జన్యు జీవక్రియను ఎలుకలు కూడా పోలి ఉంటాయి. మనిషికి ఉండే లక్షణాలు, శరీర నిర్మాణం, జీవ ప్రక్రియ ఎలుకలకు కూడా అలానే ఉంటాయి. అందుకే మనిషిలో మందులు ఎలా పనిచేస్తాయో తెలుసుకోవడం కోసం మొదటగా ఎలుకలపైనే ప్రయోగాలు చేస్తారు.

ఎలుకల సంతతి కూడా అధికంగా ఉంటుంది. వాటిని ప్రయోగశాలలో పెంచడం చాలా సులువు. ఏ ఆహారాన్ని అయినా అవి తిని బతకగలవు. మనుషుల్లాగే అవి తెలివైనవి. అవి యాభై అడుగుల ఎత్తు నుంచి పడినా కూడా వాటి శరీరానికి ఏమీ కాదు. కాకపోతే ఎలుకల వల్ల 30 రకాల వ్యాధులు మనుషులకు వస్తాయి. వాటి దంతాలు చాలా వేగంగా పెరుగుతాయి. ఏడాదికి 1 అంగుళం నుంచి రెండు అంగుళాల వరకు దంతాలు పెరుగుతాయి. అందుకే అవి అలా ఏవో ఒకటి కొరుకుతూ ఉంటాయి. అలా కొరకడం వల్ల అవి పెద్దగా పెరగకుండా ఉంటాయి.





**ఐపీఎల్17 సీజన్‌లో వరుసగా నాలుగు విజయాలతో దూసుకుపోతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)కు ఊహించని ఝలక్ తగిలింది. మొదట బ్యాటింగ్‌చేస్తూ బౌండరీలు, సిక్సర్లు బాదడం అంటే ఇంత ఈజీగా అన్నంత రేంజ్‌లో బాదుతున్న హైదరాబాద్.. ఛేదనలో మాత్రం చేతులెత్తేసింది. 'టార్గెట్ 300' అంటూ స్టేట్‌మెంట్‌లు ఇచ్చిన మన వీరులు.. ఛేదనలో 207 కొట్టడానికి నానా తంటాలు పడ్డారు. బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ విఫలమై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) చేతిలో చిత్తయ్యారు. మరోవైపు ఈ సీజన్‌లో చెత్త ప్రదర్శనలతో అభిమానుల ఆగ్రహానికి గురవుతున్న ఆర్సీబీ వరుసగా ఆరు పరాజయాల తర్వాత ఎట్టకేలకు గెలుపు రుచిచూసింది.**

# హైదరాబాద్‌కు షాకిచ్చిన ఆర్సీబీ

### ఆరు పరాజయాల తర్వాత బెంగళూరుకు ఓ విజయం

### అర్ధ సెంచరీలతో రాణించిన కోహ్లీ, పాటిదార్.. స్టేడియానికి హాజరైన ప్రేక్షకులు 35,806

### సినీ హీరో వెంకటేశ్, డైరెక్టర్ అనిల్ రావిపూడి, వంశీ పైడిపెల్లి, సంగీత దర్శకుడు తమన్, ఎంపీ అనిల్‌కుమార్, సీఎం రేవంత్ రెడ్డి కూతురు నైమిషలు మ్యాచ్‌ను వీక్షించారు.

ప్లేఆఫ్స్ రేసు నుంచి దాదాపుగా నిష్క్రమించిన ఆ జట్టు ఉప్పల్‌లో పోరాడితే పోయేదేమీ లేదన్నట్టుగా చెలరేగింది. ఐపీఎల్‌లో 250వ మ్యాచ్ ఆడిన ఆర్సీబీ.. ఈ సీజన్‌లో తమ అత్యధిక పరుగుల రికార్డు (263) రికార్డును మూడుసార్లు చెరిపేసిన ఎస్ఆర్‌హెచ్‌ను వారి సొంత ఇలాఖా ఉప్పల్‌లో ఓడించి బదులు తీర్చుకుంది. ముందు బ్యాటింగ్‌లో రజత్ పాటిదార్ మెరుపులకు తోడు కోహ్లీ క్లాస్ ఇన్నింగ్స్‌తో బెంగళూరు '200' మార్కును దాటింది. ఆర్సీబీ స్పిన్నర్లు హైదరాబాద్‌ను ఆరంభం నుంచే కోలుకోలేని దెబ్బకొట్టి బెంగళూరు 'బెంగ' తీర్చారు. వరుసగా నాలుగు మ్యాచ్‌లు గెలిచి ఊపు మీదున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఝలక్ ఇచ్చింది. సొంతగడ్డ ఉప్పల్‌లో హైదరాబాద్‌ను 35 పరుగుల తేడాతో చిత్తు చేసి ఎట్టకేలకు ఆరు పరాజయాల తర్వాత ఓ విజయాన్ని నమోదు చేసింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ సమిష్టిగా రాణించి ఎస్ఆర్‌హెచ్‌పై రివేంజ్ తీర్చుకుంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరుకు కోహ్లీ (43 బంతుల్లో 51, 4 ఫోర్లు, 1 సిక్స్), రజత్ పాటిదార్ (20 బంతుల్లో 50, 2 ఫోర్లు, 5 సిక్సర్లు), కామెరూన్ గ్రీన్ (20 బంతుల్లో 37 నాటౌట్, 5 ఫోర్లు) రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో హైదరాబాద్.. 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 171 పరుగుల వద్దే ఆగిపోయింది. షాబాజ్ అహ్మద్ (37 బంతుల్లో 40 నాటౌట్, 1 ఫోర్, 1 సిక్స్) టాప్ స్కోరర్ కాగా అభిషేక్ శర్మ (13 బంతుల్లో 31, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) ఫర్వాలేదనిపించాడు. ఆర్సీబీ స్పిన్నర్లు స్వప్నీల్ సింగ్ (2/40), కర్ణ్ శర్మ (2/29) ఎస్ఆర్‌హెచ్‌ను కట్టడిచేశారు. పాటిదార్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. టాస్ గెలిచిన బెంగళూరు సారథి మరో ఆలోచన లేకుండా బ్యాటింగ్ తీసుకోవడంతోనే ఆర్సీబీ భారీ స్కోరుపై కన్నేసిందని తేలిపోయింది. అందుకు తగ్గట్టుగానే ఓపెనర్లు కోహ్లీ, డుప్లెసిస్ (12 బంతుల్లో 25, 3 ఫోర్లు, 1 సిక్స్) మెరుపు ఆరంభాన్నిచ్చారు. ఇన్నింగ్స్ తొలి బంతినే బౌండరీగా మలిచిన కోహ్లీ.. కమిన్స్ మూడో ఓవర్లోనూ రెండు ఫోర్లు కొట్టాడు. ఉన్నది తక్కువసేపే అయినా డుప్లెసిస్ 3 ఫోర్లు, ఓ సిక్సర్‌తో విరుచుకుపడ్డాడు. 4వ ఓవర్లో నటరాజన్ రంగప్రవేశంతో డుప్లెసిస్ కథ ముగిసి 48 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. వన్ డౌన్‌లో వచ్చిన విల్ జాక్స్ (6)ను మార్కండే అద్భుత బంతికి బౌల్డ్ చేశాడు. కానీ ఆ తర్వాత వచ్చిన పాటిదార్.. హైదరాబాద్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. మార్కండే వేసిన 11వ ఓవర్లో వరుసగా నాలుగు సిక్సర్లతో ఆర్సీబీ స్కోరుబోర్డు రాకెట్ వేగాన్ని అందుకుంది. కోహ్లీ కూడా అతడికి అండగా నిలిచాడు. అయితే 19 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్న పాటిదార్ 13వ ఓవర్ వేసిన ఉనద్కత్ బౌలింగ్‌లో అబ్దుల్ సమద్‌కు క్యాచ్ ఇవ్వడంతో ఆర్సీబీ స్కోరువేగం మందగించింది. 37 బంతుల్లోనే అర్ధ శతకం చేసిన కోహ్లీ కూడా ఉనద్కత్ బౌలింగ్‌లోనే పెవిలియన్ చేరాడు. ఆఖర్లో కామెరూన్ గ్రీన్ పరుగులు పెట్టించాడు. కార్తీక్ (11), స్వప్నీల్ (12 నాటౌట్) తలా ఓ చేయి వేసి ఆ జట్టు స్కోరును 200 మార్కును దాటించారు. భారీ ఛేదనలో సన్‌రైజర్స్ ఆదిలోనే తడబడింది. తొలి ఓవర్లోనే వికెట్ కోల్పోవడంతో హైదరాబాద్ తర్వాత ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. క్రీజులోకి వచ్చినోళ్లు వచ్చినట్టే వెనుదిరిగారు. ట్రావిస్ హెడ్ (1).. విల్ జాక్స్ వేసిన తొలి ఓవర్లో ఆఖరి బంతికి కర్ణ్ శర్మకు క్యాచ్ ఇచ్చాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ మాత్రం ధాటిగా ఆడే క్రమంలో మూడో ఓవర్లో 4, 6, 6తో 20 పరుగులు రాబట్టినా దయాల్ 4వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయి కార్తీక్‌కు చిక్కాడు. స్వప్నీల్ సింగ్ ఒకే ఓవర్లో మార్క్రమ్ (7), హైదరాబాద్ భారీ ఆశలు పెట్టుకున్న హెన్రిచ్ క్లాసెన్ (7)ను పెవిలియన్‌కు పంపి భారీ దెబ్బకొట్టాడు. మరో ఆర్సీబీ స్పిన్నర్ కర్ణ్ శర్మ వరుస ఓవర్లలో హైదరాబాద్ కష్టాలను మరింత రెట్టింపుచేశాడు. 8వ ఓవర్లో తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డి (13) నిక్ క్లీన్‌బౌల్డ్ చేసిన అతడు పదో ఓవర్లో అబ్దుల్ సమద్ కూడా బోల్తా కొట్టించడంతో విజయంపై ఎస్ఆర్‌హెచ్ ఆశలు అడుగంటాయి. కమిన్స్ (31)కు గ్రీన్ చెక్ పెట్టాడు. షాబాజ్ అహ్మద్ పోరాడినా అతడి పోరాటం హైదరాబాద్ ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించింది.

**సంక్షిప్త స్కోర్లు :** బెంగళూరు: 20 ఓవర్లలో 206/7 (కోహ్లీ 51, పాటిదార్ 50, ఉనద్కత్ 3/30, నటరాజన్ 2/39) హైదరాబాద్: 20 ఓవర్లలో 171/8 (షాబాజ్ 40 నాటౌట్, అభిషేక్ 31, గ్రీన్ 2/12, కర్ణ్ శర్మ 2/29)

# బరువు తగ్గించే బెస్ట్ బ్రేక్ ఫాస్ట్



## మిక్స్‌డ్ వెజిటబుల్ సలాడ్

**ఇక్కడ మేము ఒక సింపుల్ సలాడ్ రెసిపీ. పది నిమిషాల్లో ఇది రెడీ అయిపోతుంది. దీన్ని తినడం వల్ల చర్మకాంతి పెరగడంతో పాటు, అధిక బరువు సమస్య కూడా తగ్గుతుంది. ఒకసారి ఈ సలాడ్‌ను బ్రేక్ ఫాస్ట్ లో తిని చూడండి.**

సలాడ్ అంటేనే అన్నీ ఆరోగ్యకరమైన ఆహారాల కలయిక. దీన్ని ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఇష్టపడతారు. దీన్ని పెద్దగా వండాల్సిన అవసరం ఉండదు. పది నిమిషాల్లో రెడీ అయిపోతుంది. ఈ సలాడ్లు తినడం వల్ల బరువు కూడా సులువుగా తగ్గుతారు. ఈ సలాడ్ లో మనం ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాలను కలిపాము. ఇందులో వాడిన కూరగాయలన్నీ చర్మానికి కాంతిని అందిస్తాయి. అలాగే శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా అడ్డుకుంటాయి. కాబట్టి ఈ సలాడ్ పూర్తి ఆరోగ్యకరమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ సలాడ్‌ని తయారు చేయడానికి చాలా తక్కువ సమయం పడుతుంది. ఎలా చేయాలో తెలుసుకోండి.

**కావాల్సిన పదార్థాలు**

బీన్స్ తరుగు మూడు స్పూన్లు
క్యాబేజీ తరుగు మూడు స్పూన్లు
క్యారెట్ తరుగు మూడు స్పూన్లు
బ్రకోలి 100 గ్రాములు
క్యాప్సికం తరుగు మూడు స్పూన్లు
టమోటో తరుగు మూడు స్పూన్లు
పచ్చిమిర్చి తరుగు ఒక స్పూను
నిమ్మరసం ఒక స్పూను
కొత్తిమీర తరుగు నాలుగు స్పూన్లు
మిరియాల పొడి పావు స్పూను

మిక్స్‌డ్ వెజిటబుల్ సలాడ్ రెసిపీ

1. ముందుగానే అన్ని కూరగాయలను శుభ్రంగా కడిగి సన్నగా తరిగి ఒక పక్కన పెట్టుకోవాలి.
2. స్టీమర్లో వీటన్నింటినీ వేసి ఐదు నిమిషాలు ఉడికించుకోవాలి.
3. స్టీమర్ లేకపోతే ఒక గిన్నెలో ఈ కూరగాయలన్నీ వేసి ఒక అర గ్లాసు నీళ్లు వేసి ఉడికిస్తే చాలు.
4. కూరగాయలు కాస్త మెత్తగా అవుతాయి.
5. అప్పుడు ఒక ప్లేట్లోకి తీసుకోవాలి. ఆ కూరగాయలపై నిమ్మ రసాన్ని చల్లుకోవాలి.
6. పైన మిరియాల పొడిని చల్లుకొని, కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేసుకోవాలి.
7. అంతే మిక్స్‌డ్ వెజిటబుల్ సలాడ్ రెడీ అయినట్టే.
8. దీన్ని తరచూ తినడం వల్ల ఆరోగ్యంలో ఎన్నో మంచి మార్పులు వస్తాయి.
9. ముఖ్యంగా చర్మం కాంతివంతంగా మారుతుంది.
10. కళ్ళు కాంతివంతంగా కనిపిస్తాయి. బరువు కూడా త్వరగా తగ్గుతారు.
11. ఇక కూరగాయల్లో ఆరోగ్యానికి మేలు చేసే పదార్థాలు ఎన్నో ఉన్నాయి. కాబట్టి ఇలా మిక్స్డ్ వెజిటబుల్స్ సలాడ్ ను తరచూ తింటూ ఉంటే మీ శరీరంలో వచ్చే మార్పులు మీకే తెలుస్తాయి.

ఈ మిక్స్‌డ్ వెజిటబుల్స్ సలాడ్‌లో ఉన్న క్యారెట్, క్యాబేజీ, బ్రకోలీ, క్యాప్సికం, టమోటో, గ్రీన్ బీన్స్ అన్నీ మన శరీరానికి కావలసిన పోషకాలు కలిగి ఉన్నవి. వీటిని ఉడికించి తినడం వల్ల శరీరం త్వరగా పోషకాలను గ్రహిస్తుంది. నూనె వాడకుండా ఈ సలాడ్ ను తయారు చేశాం. కాబట్టి ఇది ఆరోగ్యానికి అన్ని విధాలా మంచిది. ఇందులో ఉండే క్యారెట్లు, గ్రీన్ బీన్స్, క్యాబేజీ, బ్రొకోలీ ఇవన్నీ కూడా చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపిస్తాయి. ఒక్కసారి ఈ మిక్స్డ్ వెజిటేబుల్స్ సలాడ్‌ను తిని చూడండి. మీకు రుచిగా అనిపిస్తుంది.

# మూవీభేరి



## మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీనుకు అల్లు అరవింద్ టీం బర్త్ డే విషెస్

యాక్షన్ సినిమాలు చేయాలంటే ఠక్కున గుర్తొచ్చే డైరెక్టర్ బోయపాటి శ్రీను. భద్ర సినిమాతో డైరెక్టర్ కమ్ రైటర్‌గా ఇండస్ట్రీకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చి.. బాలకృష్ణతో సింహా సినిమా తెరకెక్కించి ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టాడు. ఆ తర్వాత అల్లు అర్జున్, ఎన్టీఆర్, రాంచరణ్‌తో సినిమాలు చేసినా పెద్దగా ఫలితం లేకుండా పోయింది. మళ్లీ బాలకృష్ణతో లెజెండ్, అఖండ సినిమాలతో మాస్ డైరెక్టర్‌గా తన ఇమేజ్‌ను పదిలం చేసుకున్నాడు. మాస్ యాక్షన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే బోయపాటి శ్రీను పుట్టినరోజు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, గీతాఆర్ట్స్ టీం బోయపాటి శ్రీనుతో కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసింది. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. బోయపాటి ప్రస్తుతం స్కంద 2, అఖండ 2 ప్రాజెక్టులను లైన్‌లో పెట్టాడు. వీటిలో ఏ ప్రాజెక్టు ముందు సెట్స్‌పైకి వెళ్తుందనేది చూడాలి మరి.



## యానిమేషన్‌లో కల్కి ప్రపంచం



'దర్శకుడు నాగ్‌అశ్విన్ ప్రేక్షకులకు కొత్త ప్రపంచం చూపించబోతున్నాడు. కొత్త పాత్రలను పరిచయం చేయబోతున్నాడు. 'కల్కి 2898' ఇండియన్ స్క్రీన్‌పై ముందెన్నడూ చూడని అద్భుతం'. అని ఆ సినిమాకు పనిచేసిన వాళ్లు చెబుతున్నారు. ప్రభాస్ కథానాయకుడిగా రూపొందుతోన్న ఈ చిత్రంలో దీపిక పదుకొణే కథానాయిక. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దుల్కర్ సల్మాన్‌లతోపాటు మరికొందరు స్టార్లు కూడా ఈ సినిమాలో భాగమైన విషయం తెలిసిందే. 'కల్కి 2898' ప్రభాస్ కెరీర్‌లోనే హైబడ్జెట్ సినిమా. శ్రీమద్భాగవతంలో ప్రస్తావించిన ఓ అంశం ఆధారంగా పురాణపాత్రల నేపథ్యంలో జరిగే ఫాంటసీ, సైంటిఫిక్ థ్రిల్లర్ ఇది. రీసెంట్‌గా ద్రోణసుతుడైన అశ్వద్ధామగా అమితాబ్‌ను మేకర్స్ పరిచయం చేశారు. వందేళ్ల తర్వాతి ప్రపంచరూపం, పరిణామాలూ, పోకడలూ ఇందులో కొత్తగా అనిపిస్తాయని తెలుస్తున్నది. ఈ సినిమా విడుదల తేదీపై ప్రేక్షకుల్లో సందిగ్ధత నెలకొని ఉన్న విషయం తెలిసిందే. మే 9న విడుదల చేయనున్నట్టు వైజయంతీ మూవీస్ సంస్థ కొన్ని నెలల క్రితం ప్రకటించింది. అయితే.. ఆ సమయంలో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వేడి తారాస్థాయిలో ఉంటుంది. అందుకే.. సినిమా విడుదలపై నిర్మాతలు పునరాలోచనలో పడ్డట్టు సమాచారం. త్వరలోనే కొత్త డేట్‌ని ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తున్నది. కాగా, విడుదలకు ముందే, ఈ సినిమాపై ఓ యానిమేషన్ వీడియోను వైజయంతీ మూవీస్ సంస్థ సిద్ధం చేస్తున్నదట. ఆ వీడియో ద్వారా 'కల్కి 2898' ప్రపంచాన్ని ఆవిష్కరించనున్నట్టు వినికిడి. ఇది ఏ తరహా సినిమానో ఆ వీడియోలో చూపించి, ప్రేక్షకులకు ప్రిపేర్ చేయడమే ఈ వీడియో ముఖ్యోద్దేశమట. ఇప్పటికే ఈ సినిమాపై అంచనాలు ఆకాశంలో ఉన్నాయి. ఈ వీడియోతో అవి మరింత పెరిగే అవకాశం లేకపోలేదు.

## ఆ సీన్ ఇబ్బంది పెట్టింది

నటిగా లొకేషన్‌లో ఇబ్బందిపడ్డ సందర్భం ఏమైనా ఉందా? అని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు మృణాల్‌ఠాకూర్ ఆసక్తికరమైన సమాధానం ఇచ్చింది. మృణాల్ అభిమాన నటుడు షాహిద్ కపూర్. ఆయనతో కలిసి నటించిన 'జెర్సీ' చిత్రం నాటి ఆన్ లొకేషన్ ఎక్స్‌పీరియన్స్‌ని మీడియా ముందు నెమరువేసుకుంది మృణాళ్. 'నాకు షాహిద్ అంటే పిచ్చి. అలాంటి నాకు వరంగా వచ్చింది 'జర్సీ' ఆఫర్. సంబరపడిపోతూ సైన్ చేశాను. నాకు షాహిద్ నవ్వు అంటే చాలా ఇష్టం. లొకేషన్లో ఆయన నవ్వుతుంటే అలాగే చూస్తూవుండేదాన్ని. ఆయన నావైపు చూసి, ఏంటలా చూస్తున్నావ్? అనడిగారు. 'సినిమాల్లోనే కాదు, రియల్‌గా కూడా మీ నవ్వు చాలా బావుంది' అని చెప్పేశాను. ఆయన నవ్వుకున్నారు. షాహిద్‌తో నటించిన రోజుల్ని జీవితంలో మరిచిపోలేను. అదే లొకేషన్‌లో నేను ఇబ్బంది పడ్డ సందర్భం కూడా ఒకటుంది. కథ రీత్యా నేను షాహిద్‌ని చెంపదెబ్బ కొట్టాలి. తనేమో నా అభిమాన నటుడు. ఆయన్ని కొట్టడం అంటే అంతకంటే శిక్ష వేరొకటి ఉండదు. కానీ కథలో కీలకమైన సీన్.. తప్పదు. అందుకే.. నిదానంగా కొడతాను.. మీరు ఎడిట్ చేసుకోండి అని దర్శకుడు గౌతమ్ తిన్ననూరికి చెప్పాను. ఆయన ఒప్పులేదు. గట్టిగా కొట్టాల్సిందే అన్నారు. షాహిద్ కూడా కొట్టమని బలవంతపెట్టాడు. పైగా 'నీ ఎక్స్ బాయ్‌ఫ్రెండ్‌ను గుర్తు చేసుకో.. గట్టిగా కొట్టెయ్..' అంటూ మోటివేట్ చేశాడు. ఆ ఒక్క సీన్ చేయడానికి మూడు గంటలు పట్టింది. షాట్ బాగా రావడానికి రెండుమూడు సార్లు కొట్టాల్సొచ్చింది. నా జీవితంలో నటిగా నేను బాగా ఇబ్బందిపడ్డ సీన్ అదే' అంటూ చెప్పుకొచ్చింది మృణాళ్‌ఠాకూర్.



## తమన్నాపై కేసు నమోదు

అగ్ర కథానాయిక తమన్నాపై మహారాష్ట్ర సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివాదాస్పద ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ మహాదేవ్‌కు అనుబంధ యాప్‌గా ఉన్న ఫెయిర్ ప్లే కోసం తమన్నా ప్రచారకర్తగా పనిచేసింది. ఈ యాప్ ద్వారా ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రసారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్ అధికారిక బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ జియో సినిమా సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి తమన్నాపై ఫిర్యాదు చేసింది. ఫెయిర్ ప్లే యాప్‌లో ఐపీఎల్ మ్యాచ్‌లు చూడమని తమన్నా చెప్పడం నిబంధనలకు విరుద్ధమని జియో సినిమా తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ క్లైంప్లైంట్‌ను స్వీకరించిన ముంబయి సైబర్ పోలీసులు వచ్చే వారం విచారణకు హాజరుకావాలని తమన్నాకు సమన్లు జారీ చేశారు. మహదేవ్ ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌పై గత కొంతకాలంగా వివాదం నడుస్తున్నది. ఈ యాప్ వ్యవహారాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసు నమోదు చేసి దర్యాప్తుని నిర్వహిస్తున్నది. ఈ యాప్ కోసం ప్రచారం నిర్వహించిన రణ్‌బీర్‌కపూర్, శ్రద్ధాకపూర్‌కు ఈడీ గతంలోనే సమన్లు జారీ చేసి విచారణ చేపట్టింది. తాజాగా తమన్నాపై కేసు నమోదు కావడం ఆసక్తికరంగా మారింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com